

# అగ్ని భట్టారకాయ నమః

# హోమమునకు  కావలిసిన వస్తువులు

| | | |
|---|---|---|
| 1 | పసుపు | 50 gm |
| 2 | కుంకుమ | 50 gm |
| 3 | గంధము | 50 gm |
| 4 | రెక్కలు వేరు చేయని పుష్పములు | Small plate. |
| 5 | ఫలములు | 12 |
| 6 | తమలపాకులు | 6 |
| 7 | వక్కలు/వక్క పొడి | 50 gms |
| 8 | అక్షతలు | 2 cups |
| 9. | ఉద్ధరిణె , అరివాణం , పంచపాత్ర, కలశ పాత్ర | 1 set |
| 10 | జలము ఒక మడి బిందె పాత్రలో | 1 |
| 11 | యజ్ఞోపవీతము | 1 |
| 12 | క్రొత్త తుండుగుడ్డ , పంచ, ఉత్తరీయం | 1 set |
| 13 | కర్పూరం | 250 gms |
| 14 | ఎండుకొబ్బరి ముక్కలు | 250 gms |

| | | |
|---|---|---|
| | | |
| 15 | దర్భలు | 150 |
| 16 | మట్టిపుల్లలు/ కట్టె పుల్లలు/ కట్టె పేళ్ళు (wood chips) and<br><br>Wood blocks (5 lb bag) | 5 lbs<br><br>5lb |
| 17 | బియ్యప్పిండి | 1 cup |
| 18 | బిల్వ దళములు/తులసి దళములు/సబ్జా దళములు | 50 |
| 19 | వండిన అన్నము | 1 cup. |
| 20 | ధన్యపు బస్తా | 20 lb bag |
| 21 | నల్ల నువ్వులు | 100 gms. |
| 22 | ధన్యపు వడ్లు | 100 gm |
| 23 | నవ ధాన్యలు | 100 gm |
| 22 | హోమ సామగ్రి | 500 gms |
| 23 | సృక్కు | 1 |
| 24 | సృవము | 1 |
| 25 | వసోద్ధార | 1 |

| | | |
|---|---|---|
| | | |
| 26 | హారతి పళ్ళెము | 1 |
| 27 | కంచు/ఇత్తడి పాత్రలు | 6 |
| 28 | నెయ్యి తో కుడిన పాత్ర (నైవేద్యం కొరకు) | 1 cup |
| 29 | పెరుగన్నం (నైవేద్యము కొరకు) | 1 cup |
| 30 | పూర్ణాహుతి కొరకు ఎర్రని పట్టు వస్త్రము | 0.5 square meter. |
| 31 | ఎండిన కొబ్బరి కాయలు | 1 |
| 32 | వట్టి వేళ్ళు | 100 gms |
| 33 | నవ రత్నాలు | 1 packet |
| 34 | ఇధ్మం [20 సమిథలను (పుల్లలను)11 దర్భలతో కట్టినది | 1 |
| 35 | ఎర్ర చందనం చెక్కలు (లభిస్తే) | 1 |
| 36 | ఇసుక | 1 small bag. |
| 37 | ఇటుకలు | 37 |
| 38 | పరిస్తరణలు [పదహారు దర్భలు కలిపి ఒక కట్ట గా కట్టాలి] | 4 |

| | | |
|---|---|---|
| 39 | Aluminum trays large | 6 |
| 40 | ఆవు నెయ్యి | 2 kg (8 blocks unsalted butter) |
| 41 | ప్రత్తితో చేసిన వస్త్రం | 1 |
| 42 | రాగి నాణెములు | 2 |

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# హోమ ప్రకరణ విధి

## షట్పాత్ర ప్రయోగః

హోమం చేసే ప్రదేశం శుభ్రం చేసి పసుపు, కుంకుమలు హోమకుండానికి అలదవలెను.

యత్రాగ్నిస్థాప్యతే తత్ర శ్వేత తండుల చూర్ణేన ప్రాదేశమాత్రం చతురశ్ర స్థండిలం కల్పయిత్వా


హోమం చేసే యజమాని తూర్పు ముఖము గా ఆసీనులై, బియ్యపిండి తో హోమకుండం పైన చతురస్రం చిత్రించాలి.



ద్వాభ్యాం దర్భాభ్యాం తత్ర ప్రాచీరుదక్సగ్ స్థాః ||

## ఉదీచీ ప్రాక్సగ్గ్ స్థాః తిస్రస్తిస్రో రేఖా లిఖిత్వా

**రెండు దర్భలతో పశ్చిమం నుంచి తూర్పు వైపుగా మూడు రేఖలు గీయవలెను , అలాగే దక్షిణం నుంచి ఉత్తరం వైపు మూడు రేఖలు గీయవలెను**




అద్భిరవోక్ష్య । శేషం నైఋత్యాముత్సృజ్య। అపఉపస్పృశ్య॥

**కళ్ళాపి చల్లినట్లు నీటిని హోమకుండం మీద చిలకరించాలి, మిగిలిన నీరు నైరుతి లో విడిచి పెట్టాలి, చేతులు కడుగుకోవాలి,**

క్రింద నుంచి దర్భలను మధ్యకు చీల్చి నైఋతి లో వదిలేయాలి.

భూర్భువస్సువరోమిత్యగ్నిం ప్రతిష్ఠాప్య । భూర్భువస్సువరోమ్।

అగ్నిముఖా॥

**అగ్నిని తెచ్చి హోమకుండం మధ్యలో ప్రతిష్ఠించాలి ,అగ్నిని తెచ్చిన పాత్రలో నీరు ,అక్షింతలు వేసి అగ్ని చుట్టూ ప్రోక్షించాలి , దీనివలన అగ్ని ఎక్కువ కాకుండ నిరోధిస్తుంది , అగ్నిని ప్రజ్వలింప చేయాలి.**

మంత్రం :- చత్వారిశృంగా త్రయో అస్య పాదా ద్వే శీర్షే సప్తహస్తాసో

అస్య। త్రిధా బద్ధో వృషభో రోరవీతి మహో దేవో మర్త్యాగ్ం

ఆవివేశ ॥

సప్తహస్తశ్చతుశ్శృంగ సప్తజిహ్వో ద్విశీర్షకః॥ త్రిపాత్ప్రసన్నవదన సుఖాసీనశ్శుచిస్మితః। స్వాహాం తు దక్షిణే పార్శ్వే దేవీం వామే స్వధాం తథా। బిభ్రద్దక్షిణహస్తైస్తు శక్తిమన్నం స్రుచం స్రువం। తోమరం వ్యజనం వామైర్ఘృతపాత్రం తు ధారయన్। మేషారూఢం జటాబద్ధం గౌరవర్ణం మహౌజసం। ధూమధ్వజం లోహితాక్షం సప్తార్చిస్సర్వకామదం। ఆత్మాభిముఖమాసీనమేవం ధ్యాయేద్ధుతాశనమ్॥

మంత్రం :- ఏషహి దేవః ప్రదిశోను సర్వాః పూర్వో హి జాతస్స ఉగర్భే

అంతః సవిజాయమానస్స జనిష్యమాణః ప్రత్యఙ్ముఖాస్తిష్ఠతి

విశ్వతోముఖః॥

ప్రాఙ్ముఖాగ్నే మమాఽభిముఖో భవ। సుముఖో

భవ సుప్రసన్నో భవ యథోక్తకర్మణ్యస్మాననుగృహాణ॥


ఓంభూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి

ధియో యోనః ప్రచోదయాత్


హోమకుండం లో తూర్పు వైపుగా నీటిని వదలాలి , ఇది తూర్పు ముఖం గా వున్న అగ్నిని , మనవైపుకు తిప్పుకొనుట కోసం.

ఇతి సోదకేన పాణినా ప్రదక్షిణమగ్నిం పరి సమూహ్య। ప్రాగాద్యగ్నిమలంకృత్య।

కుడి చేతితో నీరు తీసుకొని తూర్పు నుంచి ప్రారంభించి మళ్ళీ తూర్పు వైపుకు వచ్చేటట్లు నీరును ప్రదక్షిణ పురస్సరం గా అలకాలి. తూర్పు వైపున అక్షింతలు, పువ్వులతో అగ్ని ని అలంకరించాలి




ప్రాగుదగగ్రైర్దర్భైరగ్నిం ప్రాగాది పరిస్తృణాతి ।
ప్రాగుదగగ్రైర్వా॥ పురస్తాత్ ॥ దక్షిణతః॥ పశ్చాత్॥ ఉత్తరతః॥
ఉత్తరేణాఽగ్నిం ప్రాగగ్రాన్ ద్వాదశ దర్భాన్ సగ్గ్ స్తీర్య


తూర్పు
హోమకుండం
ఉత్తరం
దక్షిణం
పశ్చిమం



పదహారు దర్భలు కలిపి ఒక కట్ట గా కట్టాలి, దీనిని పరిస్తరణ అంటారు.
అలా నాలుగు పరిస్తరణలు చేయాలి.
ఆ నాలుగు అగ్ని చుట్టూ పరచాలి. తూర్పు, పశ్చిమం లో ఉంచిన పరిస్తరణల అగ్ర భాగాలు ఉత్తర దిక్కుగాను , దక్షిణం మరియు ఉత్తర దిక్కున వేసిన పరిస్తరణల అగ్ర భాగాలు తూర్పు దిక్కు గాను ఉండేటట్టు చూసూకోవాలి .తూర్పు, పశ్చిమం లో ఉంచిన పరిస్తరణలు , దక్షిణం లొ వుంచిన పరిస్తరణల మీదుగాను, ఉత్తరం లొ వేసిన పరిస్తరణల క్రిందగాను ఉండాలి. ఉత్తరం లొ పన్నెండు దర్భలను పరచాలి.

**హోమకుండం ఉత్తర భాగాన (హోమకుండం బయట) 12 దర్భలు పరచాలి.వాటి అగ్ర భగాలు తూర్పు దిక్కు కు చూచువిధం ఉంచాలి.**

ద్వంద్వం న్యంచి పాత్రాణి ప్రయునక్తి॥ దేవసంయుక్తాని॥ దర్వ్యాజ్యస్థాల్యౌ

రెండు రెండు పాత్రలు ఈ పన్నెండు దర్భల మీద ఉంచాలి , ఈ పాత్రలను "పాత్రాసాధన దర్భలు" అంటారు. స్రుక్కు , ఆజ్య పాత్ర క్రింద పెట్టాలి.


ప్రోక్షణీపూర్ణపాత్రే॥ ఇధ్మస్రువావితి


మధ్యలో, ప్రోక్షణ పాత్ర కుడి ప్రక్కన, పూర్ణ పాత్ర ఎడమ ప్రక్కన పెట్టాలి ఇధ్మం అనగా ఇరవై పుల్లలను పదకొండు దర్భల తో కట్టినది,దీనిని దక్షిణం వైపు మరియు స్రువము ఉత్తరం వైపు ఉంచవలయును.

**పాత్రల అమరిక**

**ఆ 12 దర్భల మీద క్రింద చెప్పే పాత్రలు మరియు హోమానికి అవసరమైన పరికరములు బోర్లించి ఉంచాలి.**

| | |
|---|---|
| * స్రువము (6) | * ఇధ్మం (5) |
| * పూర్ణ పాత్ర (4) | * ప్రోక్షణ పాత్ర (3) |
| * ఆజ్య పాత్ర (2) | * దర్వ్యము (1) |



***దర్వ్యము = సృక్కు**

***ఆజ్యపాత్ర = ఆవునేతితో నింపే పాత్ర**

*** ఇధ్మం = 20 పుల్లలను 11 దర్భలతో కట్టిన కట్ట.**

***సృవము = ఆజ్యన్ని సేకరించే గరిట.**

**పూర్ణ పాత్ర , ప్రోక్షణ పాత్ర రెండు సుమారుగా ఆజ్యపాత్ర పరిమాణం లో ఉండాలి.**



**స్రుక్కు**



**స్రువము**



**ఆజ్యపాత్ర**

<u>ఇధ్మం లో ఉంచవలసిన ముఖ్యమైన సమిధలు.</u>

∗.లావుగా పెద్దదిగా (స్థండిలం) ఒకటి.

∗.సన్నగా , పొడవుగా (దీర్ఘము) ఒకటి.

∗.పొట్టిగా ఉన్న సమిధ (అనిష్ఠగుం , పైన చెప్పిన వాటి తో పోల్చితే ఎత్తులో తక్కువది ).

∗.రెండు మిగతావాటితో పోల్చితే పొడుగ్గా ఉండేవి.

∗.మిగిలిన సమిధలు అన్ని ఒకే పరిమాణం లో ఉండాలి.



సమౌసాగ్రౌ ద్వౌ దర్భౌ ప్రాదేశమాత్రౌ పవిత్రే కురుతే

దేవపవిత్రం



రెండు దర్భలను తీసుకొని అగ్రాలను పైకి ఉండేవిధంగా చూచుకొని అగ్రాల

దగ్గర పట్టుకొని, అక్కడనుంచి జిత్తె పరిమాణం క్రిందకి కొలిచి, అక్కడ పట్టుకొని మరలా అక్కడ నుంచి జిత్తె పరిమాణం క్రిందకి కొలవాలి. [అగ్రభగాలనుంచి రెండు జిత్తెలు పరిమాణం క్రిందపైపు] తృణం=దర్భ ని కాష్ఠం = సమిధ సహాయం తో దేవ పవిత్రాన్ని పళ్ళెం మీద గాని , పాత్ర మీద గాని త్రుంచాలి

| | 1 | 2 | 3 |
|---|---|---|---|
|  |   | దర్భల కొసనుంచి బెత్తెడు ముందుకు వదిలి ముడివేయవలెను  | ముడి కి బెత్తెడు క్రింద త్రుంచవలెను |

తృణం కాష్ఠం వాంతర్ధాయ|| ఛినత్తి|| న నఖేన అప ఉప స్పృశ్య || అద్భిరను మృజ్య|| ప్రోక్షణపాత్రే నిధాయ|| ప్రోక్ష్య||

**పైన చూపిన విధంగా దర్భ ను కొలిచి ,ఒక సమిధ తో కాని, పాత్ర తో కాని దర్భను త్రుంచాలి.(చేతితో తుంచరాదు).చేతి గోళ్ళు తగలరాదు. త్రుంచిన తరువాత చేతులను శుభ్రపరుచుకోవాలి. దేవపవిత్రం నీటి తో శుద్ధి చెయాలి [దేవపవిత్రం యొక్క అగ్రభాగం క్రిందికి ఉండేవిధంగా ఉంచి దేవపవిత్రం పైన నీరు పడేవిధంగా నీటిని వదులుతూ శుద్ధి చెయాలి.**

ప్రోక్షణ పాత్ర పై ఈ దేవపవిత్రం తో ప్రోక్షించి, ప్రోక్షణ పాత్రను (ఈ పాత్ర బోర్లించి వున్నది) ఉత్తరాభిముఖం గా త్రిప్పవలెను.

అప రేణాగ్నిం పవిత్రాంత ర్హి తే పాత్రే ... అప ఆనీయ ||

పాత్రను పైకి ఎత్తి పరిస్తరణలకు వెలుపల అగ్నికి ప్రదక్షిణం గా, చుట్టు తిప్పి , పశ్చిమ భాగాన కర్తకు ముందు వచ్చు నట్లు పెట్టవలెను.
ప్రోక్షణ పాత్రలో దేవపవిత్రం ఉంచి అక్షతలు నీళ్ళు 1 వంతు పోయవలెను.

ఉత్తానహ స్తయోరంగు ష్ఠోపకనిష్ఠికాభ్యాముదగగ్రే గృహీత్వా

ప్రోక్షణ పాత్రలో ఉన్న దేవపవిత్రం యొక్క అగ్రభాగాలు ఉత్తర దిక్కుకి చూచు విధంగా , అగ్రభాగాలను యడమ చేతి బొటన వేలు, ఉంగరపు వేలు మరియు చిటికిన వేళ్ళతో పట్టుకోవాలి, అదేవిధంగా దేవపవిత్రం యొక్క అధరభాగాన్ని కుడిచేత్తో పైన చెప్పిన విధంగా పట్టుకోవాలి.

ప్రాచీస్త్రిరుత్పూయ ( 3 TIMES)

పైన చెప్పిన విధంగా పట్టుకున్న తరువాత ప్రోక్షణపాత్రలోని నీటిలో దేవపవిత్రాన్ని పశ్చిమం వైపు నుంచి, తూర్పువరకు దేవపవిత్రాన్ని నీటిలోనే తీసుకొని రావాలి,తూర్పువైపు దేవపవిత్రాన్ని ఎత్తాలి.మరలా పశ్చిమం వైపు నుంచి తూర్పువైపు తీసుకొని రావాలి.ఇలా మూడు సార్లు చెయాలి.

సపవిత్రేణ పాణినా పాత్రాణిసంస్పృస్య

**తరువాత ఇదే దేవపవిత్రంతో మిగిలిన పాత్రలని, హోమ పరికరాలని స్పృశించాలి.**

పాత్రాణ్యుదక్ప్రవణాని త్వానాసకృత్వా ఇధ్మంచ విస్రస్య
సర్వాభిరద్భిస్త్రిః ప్రోక్ష్య

**మిగిలిన అన్ని పాత్రలను ఉత్తర ముఖం గా త్రిప్పి ఉంచవలెను.(ప్రోక్షణ పాత్రను ఎట్లా తీసామో అదే విధంగా మిగిలిన పాత్రలను , హోమపరికరాలను తిప్పాలి).**

**ఇధ్మం (20 పుల్లలను 11 దర్భల తొ కట్టినది) యొక్క ముడి విప్పవలెను.ఆ దర్భల ముడిని అక్కడే ఉంచాలి.**
**మరలా దేవపవిత్రం తో మిగిలిన అన్ని పాత్రలను ప్రోక్షించాలి (మిగిలినవి 5 పాత్రలు).(మిగిలినవి (1)దర్వ్యము(స్రుక్కు) (2)ఆజ్యపాత్ర (3)పూర్ణపాత్ర (4)ఇధ్మం (5)స్రువము )**

ప్రోక్షణం దక్షిణతో నిధాయ

**ప్రోక్షణ పాత్ర తూర్పు వైపు గుండా (హోమకుండానికి ప్రదక్షిణ పురస్సరంగా) తీసుకొని వచ్చి దక్షిణం లో ఉంచాలి.**

పూర్ణ పాత్రమాదాయ । పూర్వవత్ కృత్వా

పూర్ణపాత్రను పైన చెప్పిన విధం గా తూర్పువైపుగా తీసుకొని వచ్చి హోమకుండానికి పశ్చిమమున వుంచాలి.(అంటే యజమాని లేదా

హోమం ఎవరు చేస్తున్నారో వారి ముందు పెట్టుకొవాలి)

అక్షైతైస్సహా అపఆసించ్య//

**దేవపవిత్రాన్ని ప్రోక్షణ పాత్ర నుంచి పూర్ణపాత్రలో ఉంచి ఒక వంతు నీటిని, మరియు కొద్దిగా అక్షతలు ఆ పూర్ణపాత్రలో పోయాలి.**

ఉత్తానహస్తయోరంగుష్ఠోపకనిష్ఠికాభ్యాముదగగ్రేగృహీత్వా ప్రాచిస్త్రిరుత్పూయ

**ప్రోక్షణ పాత్ర తో చేసినట్లే, పూర్ణపాత్ర లో కుడా దేవపవిత్రం యొక్క అగ్రభాగాలు ఉత్తర దిక్కుకి చూచు విధంగా , అగ్రభాగాలను యడమ చేతి బొటన వేలు, ఉంగరపు వేలు మరియు చిటికిన వేళ్ళతో పట్టుకోవాలి, అదేవిధంగా దేవపవిత్రం యొక్క అధరభాగాన్ని కుడిచేత్తో పైన చెప్పిన విధంగా పట్టుకోవాలి.**

పైన చెప్పిన విధంగా పట్టుకున్న తరువాత **పూర్ణపాత్ర లో**ని నీటిలో దేవపవిత్రాన్ని పశ్చిమం వైపు నుంచి, తూర్పువరకు దేవపవిత్రాన్ని నీటిలోనే తీసుకొని రావాలి,తూర్పువైపు దేవపవిత్రాన్ని ఎత్తాలి.మరలా పశ్చిమం వైపు నుంచి తూర్పువైపు తీసుకొని రావాలి.ఇలా మూడు సార్లు చెయాలి.

# ముఖ సమముధృత్య

పూర్ణపాత్రను రెండు చేతులతో పైకి ఎత్తి ముఖం వరకు తీసుకొని వచ్చి నమస్కరించి తిరిగి క్రింద పెట్టవలెను.(దేవపవిత్రం పూర్ణపాత్ర నందే

వుండును).

ఉత్తరేణాగ్నిం తండులోపరి దర్భేషుసాదయిత్వా

తస్యోపరి అష్టదర్భైః ప్రచ్ఛాద్య||

ఈశాన్యం నందు ఒక పెద్ద పళ్ళెం నందు, ఒక బియ్యపు బస్తా(20 lb) పెట్టి ఉంచవలెను.ఆ బియ్యపు బస్తాపైన 12 దర్భలు (తూర్పు అగ్రంగా) ఉంచవలెను,దానిపైన పూర్ణపాత్రను ఉంచవలెను.దానిపైన 8 దర్భలను ఉంచవలెను.

బ్రాహ్మణం దక్షిణతోత్రముఖ దర్భేషు నిషాద్య

దక్షిణంవైపు(హోమకుండానికి దక్షిణంవైపు)బ్రహ్మగారిని ఆహ్వానించి వారిచేతికి 3 దర్భలు ఇచ్చి ,వారితో ఈవిధంగా చెప్పాలి (బ్రహ్మగారు దక్షిణం లో కూర్చొని ఉత్తరం వైపు చూస్తారు)

అస్మిన్ హోమకర్మణి త్వం బ్రహ్మాభవ|| బ్రహ్మణః, ఇదమాసనం||
సకలారాధనైః శ్శోభనమస్తు ||

స్వామి నేను హోమం చేస్తున్నాను.ఈ దర్భలను మీరు ఆసనం చేసుకొని ఆసీనులుకండి,అని చెప్పాలి .తరువాత.తరువాత వారిని చందన తిలకాదులతో అలంకరించాలి.అలాగే పూవులను ,అక్షతలను వారిమీద వేసి నమస్కరించాలి.

తత్పవిత్రమాజ్యపాత్రే నిధాయ||

**పూర్ణపాత్రలో ఉన్న దేవపవిత్రాన్ని తీసుకొని (పూర్ణపాత్ర బియ్యబస్తా పైన వున్నది).ఆజ్య పాత్ర లో ఉంచాలి.**

ఆజ్యస్థాలీమాదాయ॥

**ఆజ్యపాత్రను ప్రదక్షిణ  పురస్సరంగా హోమకుండం బయట నుంచి తీసుకొని వచ్చి హోమం చేయువారి ముందు ఉంచవలెను.**

ఆజ్యంవిలాప్య॥

**చక్కగా కాచిన నెయ్యి (పేరుకున్నది కాకుండా) ఆజ్యపాత్రలో పోయాలి.**

ఉదీచోంగారాన్నిరూహ్య॥

బాగా కాలుతున్న నిప్పు కణికను హోమకుండంలోంచి తీసుకొని ఆజ్యపాత్రకు ఉత్తరదిక్కున, ఆజ్యపాత్రను స్పృశించే విధంగా ఉంచాలి.(ఒక విధంగా ఈ నిప్పు కణిక ఆజ్యమును గట్టిపడకుండ ఉంచుతుంది).

తేష్వాజ్యమధిశ్రిత్య॥

రెండు దర్భలు తీసుకొని, ఆజ్యపాత్రలోని ఆజ్యంలో చిలకాలి[చిలక గలిగితే ఆజ్యము గట్టిపడలేదని అర్థం]

జ్వలతాతృణేనాఘోగాఖిన్యాదీప్య॥
ఆజ్యే ప్రతిష్ఠలీకృత్య

ఏ దర్భలతో చిలికామో, ఆ దర్భలను హోమంలోని అగ్నితో వెలిగించి ఆ వెలిగే దర్భల జ్యోతిని ఆజ్యపాత్రలోని ఆజ్యంలో హోమం చేయువారు చూడవలెను (ప్రతిబింబం చూడవలెను).ఆ రెండు దర్భలను హోమకుండంలోని అగ్నియందు ఉంచవలెను.

ద్వే దర్భాగ్రే ప్రచ్ఛిద్య॥ ప్రక్షాళ్య ప్రత్యస్య
ఆజ్యే ప్రాస్య అపఉపస్పృశ్య

**మరలా రెండు దర్భలను తీసుకొని జిత్తె పరిమాణం అగ్రభాగాలను ఒక సమిధ తో కాని, పాత్ర తో కాని దర్భలను త్రుంచాలి.(చేతితో తుంచరాదు).చేతి గోళ్ళు తగలరాదు. త్రుంచిన దర్భలయొక్క అగ్రభాగం పైన నీరు పడేవిధంగా నీటిని వదులుతూ శుద్ధి చెయాలి. ఆజ్య పాత్రలో ఉన్న ఆజ్యం నందు ఉంచవలెను. చేతులను నీటి తో శుభ్రపరచుకోవలెను. (ఈ దర్భలు దేవ పవిత్రం కాదు)**

త్రిః పర్యగ్నికృత్వా

**ప్రక్కన ఉంచిన త్రుంచగా మిగిలిన శేషాన్ని హోమకుండం నందు అగ్నితో వెలిగించి,ఆజ్యపాత్ర చుట్టూ మూడు పర్యాయములు త్రిప్పాలి, తరువాత అగ్నితో ఉన్న దర్భలని హోమకుండం నందు ఉంచాలి.**

ఉదగుద్వాస్య ॥

ఇప్పుడు ఆజ్య పాత్ర ను పైకి ఎత్తి నిప్పు కణిక కు ఎడమ ప్రక్కన ఉంచాలి.

అంగారాన్ ప్రత్యూహ్య ॥

నిప్పు కణికను హోమకుండం లో ఉంచాలి

ఉదగగ్రాభ్యాం పవిత్రాభ్యాం పునరాహారమాజ్యం త్రిరుత్పూయ ॥

ప్రాగారభ్య పశ్చాన్నీత్వా పునః ప్రాగేవ సమాప్తిః ॥

**3 times.**

**ప్రస్తుతం దేవపవిత్రం ఆజ్యపాత్రలో ఉన్నది.దేవపవిత్రం యొక్క అగ్రభాగాలు ఉత్తర దిక్కుకి చూచు విధంగా , అగ్రభాగాలను యడమ చేతి బొటన వేలు, ఉంగరపు వేలు మరియు చిటికిన వేళ్ళతో పట్టుకోవాలి, అదేవిధంగా దేవపవిత్రం యొక్క అధరభాగాన్ని కుడిచేత్తో పైన చెప్పిన విధంగా పట్టుకోవాలి.**

**దేవపవిత్రాన్ని తూర్పువైపు ఆజ్యపాత్రలోని ఆజ్యం నందు ముంచి ఆజ్యమునందే పశ్చిమము వైపు తీసుకొని రావలెను,మరలా ఆజ్యమునందే దేవపవిత్రాన్ని తూర్పువైపు తీసుకొని రావలెను,ఇప్పుడు దేవపవిత్రాన్ని పైకి ఎత్తవలెను. ఈ విధంగా మూడుపర్యాయములు**

**చేయవలెను.**

పవిత్రగ్రంథిం విస్రస్య ||

ఆమూలాగ్రమపఉపస్పృస్య || ప్రాగగ్రమగ్నౌ పవిత్రేను ప్రహరతి ||

**మూడు పర్యాయములు పైన చెప్పిన విధంగా చేసిన తరువాత దేవపవిత్రం ముడి విప్పాలి.దేవపవిత్రం యొక్క అగ్రభాగాలు భూమిని చూచువిధంగా పట్టుకొని , కుడిచేత్తో ఉద్ధరిణతో దేవపవిత్రం పైనుంచి వదలాలి.ఆవిధంగా దేవపవిత్రాన్ని శుద్ధి చేసిన తరువాత , నీరు విడిపోయేవరకు దేవపవిత్రాన్ని తుడిచి , అగ్రభాగాలు తూర్పుదిక్కు చూచువిధంగా పట్టుకొని హోమకుండంలొ అగ్ని యందు ఉంచి నమస్కరించాలి.**

వామదక్షిణహస్తాభ్యాం స్రుక్స్రువౌ వానగ్నౌ ప్రతితప్య ||

**వామ హస్తం తొ సృక్కును, దక్షిణ హస్తము తో సృవమును పట్టుకొని , ప్రదక్షిణ పురస్సరంగా హోమకుండం తూర్పుదిక్కు నుంచి హోమము చేయువారి ముందుకు తీసుకొని రావలయును.[పాత్రల అమరికలో 1.వ ప్రదేశములో సృక్కు , 6.వ ప్రదేశము లో స్రువము ఉన్నవి గమనించగలరు]**

**హోమము చేయువారి వామ హస్తం నందు సృక్కు, దక్షిణ హస్తము నందు సృవమును ఉన్నవి, ఆ రెండింటినీ హోమమునందు ఉన్న అగ్ని పైన(అగ్ని తగులకుండా ) బోర్లించినట్లుగా పట్టుకొనవలయును.[అగ్ని**

**యొక్క వేడి స్రుక్కు కు, స్రువమునకు తగులునట్లు కాచాలి].**

త్రిభిర్దర్భాగ్రైస్సమ్మృజ్య ||

**స్రుక్కు , స్రువములను వామహస్తముతో పట్టుకొని, మూడు దర్భలను తీసుకొని స్రుక్కు, స్రువముల యొక్క అగ్రభాగాలయందు ఉన్న ప్రదేశములను (వాటియందు వున్న గుంటలవంటి ప్రదేశములు) శుభ్రపరచవలెను.మరలా వామహస్తముతో స్రుక్కును, దక్షిణ హస్తముతో స్రువమును బోర్లించినట్లు హోమకుండమునందు ఉన్న అగ్ని పై తగులకుండా పట్టుకొనవలయును.[అగ్నికి తగులకుండా కాచాలి, ఈ విధంగా 3 పర్యాయములు చేయాలి].**

పునః ప్రతితప్య || ప్రోక్ష్య ||

స్రుక్కు, స్రువములను , దర్భలతో (ఇందాక తీసుకొన్న మూడు దర్భలతో) నీటి తో ప్రోక్షించాలి.ఈ దర్భలను అగ్నియందు అప్పుడే వేయరాదు.

స్రువముత్తరతో నిధాయ |

ఆజ్యపాత్రస్యోత్తరతో దక్షిణతో దర్వీముత్తరత ఇతరదర్వీంచనిధాయ

**ఆజ్యపాత్ర ఉత్తర దిక్కున స్రువమును ఉంచాలి. ఈ ఆజ్యపాత్రకు , స్రువమునకు మధ్య స్రుక్కును ఉంచాలి.**






దర్భైరద్భిస్స్రుగ్ స్రువౌ అగ్నౌ ప్రహరతి

| |
|---|
| **స్రుక్కు , స్రువములను ప్రోక్షించిన మూడు దర్భలయొుక్క అగ్రభాగలు భూమిని చూచువిధంగా పట్టుకొని,ఉద్ధరిణతో నేరు తీసుకొని ప్రోక్షించి,శుభ్రపరచి, ఆదర్భల అగ్రభాగాలు  తూర్పు దిక్కు చూచువిధంగా పట్టుకొని హోమకుండమునందలి అగ్ని యందు ఉంచవలెను.** |

ఇధ్మమాదాయ ఇధ్మ రజ్జుం పూర్ణపాత్రే నిధాయ


| |
|---|
| **ఇధ్మం [20 సమిథలను (పుల్లలను)11 దర్భలతో కట్టినది] పైన క్రతువునందు 11 దర్భలతో తాడుగా నున్న దర్భలముడిని విప్పి ఉంచాము. గమనించగలరు]  ఆ దర్భల తాడును (ముడివిప్పి ఉంచినది) తీసుకొని,బియ్యపు బస్తా (లేదా బియ్యపు రాశి) పైన ఉన్న పూర్ణపాత్ర పైన ఉన్న 8 దర్భల పైన ఉంచాలి.ఇధ్మమును ప్రదక్షిణ పురస్సరం గా తీసుకొని వచ్చి హోమము చేయువారి ముందు ఉంచాలి.** |

పరిధీన్ పరిదధాతి

ఇధ్మం నందు ఉన్న సమిధలతో(పుల్లల తో) హోమకుండానికి పరిధులను యేర్పరచాలి


స్థవిష్ఠం పశ్చా॑త్

**లావుగా పెద్దదిగా ఉన్న సమిధ(పుల్లను) తీసుకొని హోమకుండము పైన (గోడలమీద) పశ్చిమమువైపు ఉంచవలెను.ఈ సమిధ యొక్క అగ్రభాగము ఉత్తరదిక్కును చూచువిధముగా ఉంచవలెను.[ఈ పుల్లను స్థండిలం అంటారు]**




దక్షిణతో ద్రాఘీయాగ్ంసం దీర్ఘం

**రెండవది సన్నగా, పొడుగ్గా ఉన్న సమిధ ను తీసుకొని హోమకుండానికి దక్షిణం వైపు ఉంచవలెను. ఈ సమిధ యొక్క అగ్రభాగము తూర్పు దిక్కు చూచువిధము గా ఉంచవలెను.**





అనిష్టగం ప్రాస్య ముత్తరతః

ఉదగగ్రం మధ్యమం|| ప్రాగగ్రావితరౌ మధ్యమపరిధి

ముపస్పృశ్య || పురస్తాదూర్ధ్వే ద్వే ఆఘారసమిధావాదధాతి||

**మూడొవది మిగిలిన పైన చెప్పిన సమిధలతో పోల్చితే చిన్నది(పొట్టిగా ఉన్నది),హోమకుండానికి ఉత్తరభాగమునందు ఉంచవలెను.దీని అగ్రము కుడా తూర్పు దిక్కు చూచువిధముగా ఉంచవలెను.**




స్థండిలమునకు దీర్ఘము , అనిష్ఠగుం తగులు విధముగా అమర్చాలి


| |
|---|
| **రెండు సన్నగా పొడుగ్గా ఉన్న సమిధలను హోమకుండం లోపల ,తూర్పువైపున [ఈశాన్యం నందు ఒకటి ,ఆగ్నేయం నందు ఒకటి] గ్రుచ్చి ఉంచాలి. వాటి యొక్క అగ్రభాగాలు ఆకాశమును చూచువిధంగా ఉండాలి.** |

అగ్నిం పరిషించతి

| |
|---|
| **అగ్ని పరిషించనం చేయవలెను.** |


అదితేనుమన్యస్వ

**కుడి చేతి యందు జలము తీసుకొని హోమకుండం యొక్క నైఋతినుండి మొదలుకొని,ఆగ్నేయం వరకు ఋషి తీర్థము వలే ధారగా నీటిని హోమకుండము వెలుపల వదలవలెను.**




అనుమతేనుమన్యస్వ


**రెండవసారి మరలా జలము కుడిచెత్తో తీసుకొని ,హోమకుండం నైఋతినుండి మొదలుకొని, వాయవ్యం వరకు ధరగా నీటిని విడిచిపెట్టాలి.**




సరస్వతేనుమన్యస్వ


**మూడొవసారి మరలా జలము కుడిచేతితో తీసుకొని హోమకుండము వాయవ్యం మొదలుకొని ,ఈశాన్యము వరకు ధారగా నీరును విడిచి**

**పెట్టాలి.**




దేవ సవితః ప్రసువ

నాలుగోవసారి మరలా కొంచము ఎక్కువ జలము తీసుకొని, హోమకుండము యొక్క ఈశాన్యము మొదలుకొని ప్రదక్షిణ పురస్సరముగా హోమకుండం చుట్టు నీటిని విడిచిపెట్టాలి.



**హోమం చేయువారి ముందు ఉన్న ఇధ్మం ను పూజ చేయవలెను. పసుపు, కుంకుమ , చందనం  ఇధ్మమునకు పెట్టి పూవులు , అక్షతలు వేసి నమస్కరించవలేను. ఇధ్మమును వామ హస్తముతో పట్టుకొవాలి.**

స్వాయమలం కృత్వా

**హోమం చేయువారు కూడా కుంకుమ ,చందనం తో అలంకరించుకొవాలి.**

బ్రహ్మాణమలంకృత్వా

**బ్రహ్మాగారిని కూడా కుంకుమ ,చందనం అలంకరించుకొమ్మని ప్రార్థించాలి**

## స్రువేణేధ్మమభిఘార్య

**స్రువము తో కొంచము ఆజ్యము తీసుకొని, వామ హస్తము నందు ఉన్న ఇధ్మము మీద వేయాలి.స్రువము ఎక్కడ నుంచి తీసారో అక్కడే మరలా పెట్టివేయవలెను.**

## ఆసనాత్ కించిదుథాయ

హోమంచేయువారు ఇధ్మమును (మిగిలిన 15 సమిధలు)రెండు చేతులతో పట్టుకొని కూర్చున్న ఆసనము మీదనుంచి మొకాళ్ళవరకు లేవాలి (అలా లేవలేనివారు పూర్తిగా లేచినుంచోవచ్చును)

మంత్రం : ఓంచత్వారిశృంగాత్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్తహస్తాసో

అస్య॥ త్రిధాబద్ధోవృషభోరోరవీతి మహోదేవోమర్త్యాగ్ం ఆవి

వేశ ॥

# అస్మిన్ హోమకర్మణి బ్రహ్మన్, ఇధ్మానాధాస్యే

హోమము చేయువారు బ్రహ్మ గారిని ఉద్దేశించి "స్వామి నేను హోమము చేయుచున్నాను ,నా చేతియందు ఉన్న ఇధ్మమును హోమకుండము నందలి అగ్ని యందు ఉంచవచ్చునా?" అని అడుగవలెను.(మంత్రపురస్సరముగ ఆడుగవలెను).

అప్పుడు బ్రహ్మగారు **ఆధత్స్వ** అని అనుమతి ఇస్తారు.

బ్రహ్మగారి అనుమతి తో యజమాని ఇధ్మమును హోమము నందు ఉంచి నమస్కరించవలెను.

ఇధ్మపరిక్షేపణముహూర్తస్సుముహూర్తోఽస్తు॥ ఇధ్మప్రక్షేపణముహూర్త
కాలే సూర్యాదీనాంనవానాం గ్రహాణా మానుకూల్యఫలసిద్ధిరస్తు ॥


ఆఘారావాఘారయతి దర్శపూర్ణమాసవత్తూష్ణీం.

ప్రజాపతిం మనసాధ్యాయన్

**బ్రహ్మ గారు అక్షతలతో (మంత్ర పురస్సరం గా ) హోమము చేయు దంపతులను ఆశీర్వదించవలెను.ప్రజాపతిశ్వరుని---హోమము చేయువారు, హోమము దగ్గర ఉన్నవారు మనసునందు ధ్యానించవలెను.**

దక్షిణా ప్రాంచమృజుగ్ం సంతత మాఘారయతి ||
వాయవ్య కోణ మారభ్యాగ్నేయ కోణపర్యంతం
ఋజుమాఘారయతి ||
ప్రజాపతయ ఇదం నమమ ||

**స్రువముతో ఆజ్యముని తీసుకొని (మంత్రపురస్సరము గా) వాయవ్యము మొదలుకొని, హోమకుండము నందు ఆగ్నేయము వరకు ఆజ్యమును ధారగా విడిచి పెట్టాలి. ప్రజాపతయ ఇదం నమమ అని ప్రజాపతిని ధ్యానం చేయాలి.**





**స్రువముతో**

**స్రుచాద్వితీయమైంద్ర మితరపరిధిసంధి మన్వహృత్యైవం ||**

**నిఋఋతికోణమారభ్యేశానకోణ పర్యంతం ఋజుమాఘారయతి||**

**ఇంద్రాయేదం నమమ||**

**మరలా స్రువముతో అజ్యము తీసుకొని, స్రుక్కులో పోసి, నిఋఋతి మొదలుకొని ,ఈశాన్యం వరకు అజ్యమును ధారగా విడిచి పెట్టాలి. ఇంద్రాయేదం నమమ అని ధ్యానం చేయాలి.**




**స్రుక్కుతో**

ప్రాగుదంచ మాజ్యభాగౌ జుహోతి

**తూర్పు వైపు హోమకుండము లోపల రెండు భాగాలు గుర్తించాలి.(హోమకుండం ఒక ముఖము గా భావించినట్లైతే,ఆ ముఖములో కన్నులు ఎక్కడ ఉంటాయో ఆ భాగాలను గుర్తించాలి)**

అగ్నయే స్వాహేత్యుత్తరార్ధపూర్వార్ధే జుహోతి

www.shambhoshankara.com

ఏకమ్-ద్వే-త్రీణి-చత్వారి. పంచేతిపంచావత్తీనాం||

**స్రువముతో ఆజ్యమును తీసుకొని, స్రుక్కులో ఐదుసార్లు వేసుకొని(మంత్ర పురస్సరం గా) , హోమకుండములో ఎడమ వైపు తూర్పు-ఉత్తరార్ధ భాగము ( అక్కడ ఉన్న అఘార సమిధలకు కొంచం క్రిందగా) ఆజ్యముతో ఒక కన్ను (గుండ్రముగా) గీయాలి.( క్రింది మంత్రము చెప్పిన తరువాత కన్ను గీయాలి.)**


ఓం అగ్నయే స్వాహా॥ అగ్నయ ఇదం న మమ।

సోమాయ స్వాహేతి దక్షిణార్ధ పూర్వార్ధే జుహోతి॥

ఏకమ్-ద్వే-త్రీణి-చత్వారి.

ఓం సోమాయ స్వాహా॥ సోమాయేదం న మమ॥

**అదేవిధంగా మరలా ఐదుసార్లు ఆజ్యమును స్రువముతో తీసుకొని, స్రుక్కులో పోసి దక్షిణార్ధ-పూర్వార్ధం లో రెండొవ కన్ను గీయాలి.[మంత్రపురస్సరంగా] , రెండు కళ్ళు సమానంగా ఉండేటట్లు**




**చూచుకోవాలి.**

సమంప్రా ర్క్వా యథోపదేశం ప్రధానాహుతీర్హుత్వా ॥


అన్నపాత్ర లో నెయ్యి వేసి , సృక్కులో రెండు సార్లు అన్నం వేసి, తరువాత అన్నపాత్రలో మరలా నెయ్యి వేయాలి.

అగ్నయే స్వాహాః అని విడిచి పెట్టవలెను.

పైన చెప్పిన విధంగానే సృక్కులో రెండు సార్లు అన్నం వేసి గణానాంత్వా మంత్రం తో మరలా చెయాలి.

మరలా పైన చెప్పిన విధం గా ప్రణోదేవి మంత్రం తో చేయాలి.

స్విష్టకృత్ హోమం కొరకు కొంచెం అన్నం ఉంచుకొని ,మిగిలిన అన్నాన్ని ఆహుతి వేయాలి.



శ్రీ గురుభ్యో నమః

Viswanadh Vadlamannati